ANDHRA JYOTI, Vijayawada, Regd. No. H. 563

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 335 | విజయవాడ, జూన్ 6, 1968 గురువారం | 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టు ద్వారా రు. న.పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బ. నెం. 334. విజయవాడ-2

పెండ్లి ప్రకటన తెచ్చిన తంటా

వారణాసి, జూన్ 5 — అలహాబాద్‌లో ఒక కాలేజీలో చదువుతున్న యువకుడు "పెండ్లికుమారుడు కావలెను," అనే పత్రికా ప్రకటన చూచి, దానిలో వధువును గురించి పేర్కొన బడిన వివరాలను చదివి ముగ్ధుడై, తన ఫొటోతో సహా ప్రకటనలో పేర్కొనబడిన పోస్టుబాక్సుకు దరఖాస్తు పంపాడు. తీరా చేసవి సెలవులలో ఇంటికి వెళ్ళేసరికి తండ్రి అతడివి తలవాచేట్లు చివాట్లు పెట్టాడు, ఇంతాచేస్తే, ఆ వధువు ఎవరోకాదు, అతని చెల్లెలే!

సెనెటర్ రాబర్ట్ కెనెడీపై హత్యాప్రయత్నం

తుపాకి కాల్పులతో అమెరికా డెమొక్రాటిక్ నాయకునికి తీవ్రగాయాలు

లాస్ ఏంజెల్స్ హోటల్‌లో శ్వేత జాతీయుని దారుణ చర్య

పరిస్థితి విషమంగా వున్నట్టు డాక్టర్ ప్రకటన

రాబర్ట్ కెనెడీ

లాస్ ఏంజెల్స్, జూన్ 5—

స్వర్గీయ జాన్ ఎఫ్. కెనెడీ సోదరుడు సెనెటర్ రాబర్ట్ కెనెడీపై నేడు తెల్లవారు జామున ఎవరో తుపాకితో కాల్పులు జరిపి, హత్యాప్రయత్నానికి ఒడిగట్టారు.

సెనెటర్ కెనెడీ పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు లాస్ ఏంజెల్స్‌లోని ఆస్పత్రి నుంచి వార్తలు తెలియజేస్తున్నవి.

సెనెటర్‌కు మెడమీద తుపాకి దెబ్బ తగిలినట్టు తాను భావిస్తున్నానని ఒక ప్రత్యక్ష సాక్షి తెలియజేశారు. కాగా ఆయనకు తలమీద గాని, తొడలో గాని దెబ్బ తగిలి వుండవచ్చునని మరికొన్ని వార్తలు తెలియజేస్తున్నవి.

తుపాకి కాల్పులలో కెనెడీ బావమరది సైఫెన్ స్మిత్ కూడా గాయపడినట్టు చెప్పబడుతున్నది.

కొద్ది క్షణాల క్రితం వరకు అనంది పారవళ్ళతో మునిగివున్న స్త్రీలు, పురుషులు ఈ వార్త వినడంతో నే కన్నీరు కార్చారు.

సెనెటర్ కెనెడీ తన గది నుంచి బయటకు వచ్చి హోటల్ తోటవరాండాలో నికి వెడుతుండగా ప్రజా సమూహంలో నుంచి ఒక వ్యక్తి బయటకు వచ్చి కాల్పులు జరిపినట్టు టెలివిజన్ జెర్నలిస్టులు రాసి మరి ఎవరో తెలియజేశారు.

కెనెడీ అంగరక్షకుడు ఎదురు కాల్పులు జరపగా, దాడి చేసిన వ్యక్తికి కాలిలో తూటా దూసుకొని పోయింది.

పోలీసులు వెంటనే ఆ వ్యక్తిని కస్టడీలో తీసుకొన్నారు.

సెనెటర్ కెనెడీని అంబులెన్సువద్దకు తీసుకొని వెళుతుండగా ఆయన ఏదో అస్పష్టమైన మాటలు అన్నట్టు వరలువురు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

కాల్పుల తర్వాత కెనెడీని వంట గది లోనికి తీసుకొని వెళ్ళారు. అక్కడ ఆయన "అంతా క్షేమంగానే వున్నారా" అని అన్నారు.

సెనెటర్ తన్ను ఒకటి పూర్తిగానూ, రెండవ తన్ను పగం తెరుచుకొని వున్నట్టు స్పష్టంగా చూసినవారు తెలియజేశారు.

ఇద్దరు అనుమానితులను కస్టడీలో తీసుకున్నట్టు కాల్పులు జరిగిన స్థలంలో వున్న ఒక పోలీసు అధికారి చెప్పారు.

కస్టడీలో తీసుకొన్న వారిని వెంటనే రిందలదక.

అయితే ఈ ఇద్దరిలో ఒకరు అరడుగుల పొడవుగల శ్వేత జాతీయుడని ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు.

సెనెటర్ రాబర్ట్ కెనెడీ ప్రచార కార్యాలయంలో ఒక మహిళను కాల్చిన శబ్దం వినిపించడంతోనే ప్రజలు సెనెటర్ మీదనే ఈ ఘోరం జరిగి వుండవచ్చునని కేకలు వేశారు.

కెనెడీపై కాల్పులు జరిగినట్టు వార్తలు ప్రచారం కావడంతో అంబాసిడర్ హోటల్ లోని ఆయన గదివద్ద గందరగోళం వ్యాపించింది.

కెనెడీ వేదిక నుంచి దిగగానే ఆయన తలపై తుపాకితో కాల్చినట్టు సి.బి.ఎస్. వ్యాఖ్యాత తెలియజేశారు.

కెనెడీ గాయపడినట్టు ఎన్. బి. సి. వ్యాఖ్యాత ఒకరు టెలిఫోన్‌లో తెలిపారు.

"అనేక కొంద్లు కాల్చినట్టు ఒక వార్త వెల్లడించింది.

ఆ గదికి ప్రక్కనే వున్న వంటగది నేలపై కింద కెనెడీ పడివున్నట్టు చెప్పబడింది.

మాజీ ఒలింపిక్ చాంపియన్, కెనెడీ అంగరక్షకుడు రఫర్ జాన్సన్ తుపాకి ధరించి వున్న ఒక వ్యక్తిని పట్టుకొన్నట్టు వార్త వచ్చింది.

అంబాసిడర్ హోటల్‌లో ఎడమ కొండ్లు కాల్పులు జరిగినట్టు, వాటిలో ఒకటి అమెరికన్ ట్రాడ్ కాన్టెంగ్ అసోసియేట్ తైరెక్టరు విలియం వివెర్ చేతిలో తగిలినట్టు ఎస్.బి. సి తెలియజేసింది.

మరొక గుండు కెనెడీకి తగిలినట్టు ఎన్.బి.సి. ప్రతినిధి రాబర్ట్ క్లార్క్ తెలియజేశారు.

కెనెడీ పిడుదులో గాలి తగిలినట్టు అక్కడనే వున్న న్యూయార్క్ రేడియో స్టేషన ప్రతినిధి చెప్పారు.

రక్తమయమైన కెనెడీ ముఖం

కెనెడీ ముఖం రక్తమయమైనట్టు అయితే వంటగదిలో నేలపై పడివున్న ఆయన కనులు తెరుచుకొనే వున్నట్టు ఆ ప్రతినిధి తెలియజేశారు.

దాడికి పాల్పడి పుంటాడని అనుమానించబడిన ఒకనిని కెనెడీ అంగరక్షకుడు పట్టుకున్నట్టు కూడా తెలియజేయడం జరిగింది.

కాలిఫోర్నియా ప్రాథమిక ఎన్నికలలో తాము గెలిచినట్టు తెలుసుకొన్న తర్వాత తన అనుయాయుల సభలో కొన్నిక్షణాల క్రితమే ప్రసంగించిన కెనెడీ గది నుంచి "సెనెటర్‌కోసం డాక్టర్‌ను తీసుకొనిరండి" అనే కేకలు వినిపించినవి.

ఎవరిపై కాల్పులు జరిగినది పూర్తిగా నిశ్చితం కాలేదని అయితే, సెనెటర్ గాయపడినట్టు కేకలు వినపస్తున్నవని టెలివిజన్ వ్యాఖ్యాత చెప్పారు.

కెనెడీ ప్రధాన కార్యాలయంలో గాయపడిన యు. పి. ఐ. ప్రతినిధి ఒకరు. కెనెడీ గెలుపుకు సంబంధించిన వార్తలు ప్రకటన అనంతరం ఆ ప్రాంతంలో పరిస్థితి అల్లకల్లోలంగా వున్నదని తెలియజేశారు.

ఒక బాలిక రోడ్డు కాలిబాటవద్దన పడుగెత్తుకునివెళ్ళి "అయ్యో కాల్పులు జరిగాయి" "కెనెడీపై కాల్పులుజరిగాయి" అని కేకలు పెట్టింది.

కెనెడీ బావమరిది స్టీఫెన్ కూడా కాలిబాట వద్దకు పరుగుతీసి "ఆ ఇంటిలో డాక్టరు

సెనెటర్ రాబర్ట్ కెనెడీ ఎన్నికల ప్రచారం సందర్భంలో ఒరెగాన్ రాష్ట్రంలోని పోర్ట్‌లాండ్‌లోని ఒక కాలేజీలో ప్రసంగిస్తున్న దృశ్యం

త్వరలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 5—

మంత్రివర్గం విస్తరణ అవసరాలు కలవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు. అయితే ఎప్పుడు జరిగేదీ చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ఢిల్లీ నుండి తిరిగివచ్చిన వెంటనే పత్రికల వారితో మాట్లాడుతూ మారి కొందరు మంత్రులను నియమించవలసిన అవసరత, అవకాశం కలదని ఆయన అన్నారు.

మంత్రివర్గం విస్తరణ ఎదీలేదని జరిగితే, అభ్యర్థులు ఎవరుకాగలరన్న విషయాన్ని గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు అక్కడ మామూలు చిరునవ్వుతో సమాధానమివ్వకుండా దిస్పించారు.

శ్రీ కొకాని వెంకటరత్నం మంత్రి కాగలరని ఆశతో ఆయనను గవర్నరు ప్రజలు గెలిపించారన్న ఉద్దేశాన్ని ఒక విలేకరి ఆయన దృష్టికి తీసుకొని రాగా ఆ అభిప్రాయంతో తాను ఏకీభవించకలేనని ముఖ్యమంత్రి అన్నారు "మంత్రి అవుతాడు అనుకుంటే ఇంకా ఈర్ష్యుడు ఎక్కువై అయనను గెలవనివ్వరాదని దాలామంచూస్తాడు" అని ఆయన అన్నారు.

"అవసరి పోనియండి. ఇప్పుడైనదుకు మంత్రివర్గ విస్తరణ చేసేముందు మేము చెబుతాం గదా?

ఎక్కువ కాలం తనకు భారంగా వున్నప్పుడు అభిప్రాయాన్ని ఆయన త్రోసిపుచ్చారు. తన మంత్రివర్గ సభ్యులను తగినంత సమర్థులేనన్న అభిప్రాయంతో కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏకీభవించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ

విజయభాస్కర రెడ్డి, ఇబ్రహీంఅలీ అన్సారీ, దాసరి ప్రకాశంగార నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5— ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ అధ్యక్షులుగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వేదుల విజయభాస్కర రెడ్డి, శ్రీ ఇబ్రహీంఅలీ అన్సారీ, (మంత్రులు) శ్రీ దాసరి ప్రకాశంగార్లను నామినేట చేశారు.

ఇంతకుముందు శ్రీ కె. రఘురామయ్య, శ్రీ ఎం. వి. రాజు అధ్యక్షులుగా, వెంగళ రావు, ఎన్. రామచంద్రారెడ్డి, తోట రామస్వామి గార్లను నియమించారు.

లోకంతీరు

"ఎందుకండీ, ప్రతి స్టేషనులోనూ నన్నూ, పిల్లల్నీ కిందికి దిగి నుంచోమంటున్నారు?"

"ఎందుకేమిటి? ఆగివున్న రైలులో ఎప్పుడూ కూర్చోకూడదు ఏ వేపునుంచి ఏబండి వచ్చి గుద్దుకుంటుందో ఎవరికి తెలుసు?"

పారిస్ శాంతిచర్చలు

పారిస్, జూన్ 5— వియత్నాం శాంతి చర్చలు నేడు తిరిగి ప్రారంభమైనాయి.

అమెరికా రాయబారి శ్రీ అవెరల్ హారిమన్, ఉత్తర వియత్నాం రాయబారి శ్రీ క్వాన్ట్రేలమధ్య నాల్గురోజుల విరామం తర్వాత ఎడవ సమావేశం జరిగింది.

బొంబాయిలో శివసేన దౌర్జన్య చర్యలు

దక్షిణాది వారి హోటళ్ళపై దాడులు, లూటీలు

బొంబాయి, జూన్ 5—

"శివసేన జిందాబాద్" అని నినాదాలుచేస్తూ ఒక సమూహం దక్షిణ బొంబాయిలోని రెండు హోటళ్ళపై గత రాత్రి దాడి చేసి, గాజు కిటికీలను, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసింది.

ఈ హోటళ్ళకు జరిగిననష్టం పదివేల రూపాయల వరకు వుండవచ్చునని పోలీసులు చెప్పారు.

దాడికి గురిఅయిన ఈ రెండుహోటళ్ళు ఏడీకాదాదివారికి చెందినట్టివే.

కాదాపు 60 మందిగల ఈ శివసేన మూక ఆ హోటళ్లలో అమ్మకానికి పెట్టిన కొన్ని వస్తువులను కూడా లూటీచేశారు.

ఈ దాడిలో ఎవరూ గాయపడలేదు.

ఈ గుంపు ఇనుప ఊచలు, లాఠీలు దరించి, హోటళ్ళలోనికి ప్రవేశించగానే ఆ హోటళ్ళ మేనేజర్లు పరిచారు పారిపోయారు.

అరెస్టులు ఏమీ జరగలేదని పోలీసులు చెబుతున్నారు.

"అత్యంత కిష్టస్థితి"

రాబర్టు కెనెడీ పత్రికా కార్యదర్శి ప్రకటన

లాస్‌ఏంజిల్స్, జూన్ 5— సెనెటర్ కెనెడీ పరిస్థితి "అత్యంత క్లిష్టంగా" వున్నదని అయిన పత్రికా కార్యదర్శి ప్రాంక్ మెంకిఫిక్ ప్రకటించారు.

మెదడులో ఒక బుల్లెట్ తన్న మిగతా వాటన్నింటిని పర్జన్ జరిపివేసినట్టు ఆయన చెప్పారు.

(మిగతా 3 వ పేజీలో)

పారిస్ శాంతి చర్చలు:

హానోయ్ వైఖరిలో మార్పు రాగల అవకాశాలు

అమెరికా ప్రతినిధివర్గం పరిశీలన

పారిస్, జూన్ 5

శాంతి సంప్రదింపుల మార్గాలగురించి రాయబారాలు ప్రారంభించడానికి వీలుగా తన వైఖరిని కొంతవరకు మార్చుకొనడానికి ఉత్తర వియత్నాం సంసిద్ధం కాగలదనడానికి ఆధారభూతమైన విషయాలగురించి నేడు అమెరికా ప్రతినిధులు శ్రద్ధగా పరిశీలిస్తున్నారు.

అమెరికా రాయబారి శ్రీ అవెరల్ హారిమన్, ఉత్తర వియత్నాం ప్రధాన దూత శ్రీ క్యాన్ట్రేల్ నాల్గు రోజుల విరామం తర్వాత నేటి మధ్యాహ్నం కలిగిందరు తిరిగి సమావేశమవుతున్నారు. వారు త్రిందటి శుక్రవారంనాడు సమావేశం జరిపారు.

నేటి సమావేశం ఆసక్తి దాయకమైనదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

ద్వితీయ ఘట్టం చర్చలను ప్రారంభించడానికి దోహద కరంగా ఉత్తర వియత్నాం కొత్త ప్రతిపాదన చేయవచ్చునని కొందరు అభిప్రాయపడ్డారు. హానోయి ఆశయాల పట్ల మరి కొందరు అనుమానాలను వ్యక్తం చేశారు.

"ఏదో సందేహం కానవస్తున్నది" అని ఒక పరిశీలకుడు అన్నారు.

హానోయ్ ప్రతినిధి ప్రకటన

పారిస్, జూన్ 5— ఉత్తర వియత్నాం ప్రతినిధి అమెరికా దాడుల నిరమణను సాధించడం శాంతిచర్చల ప్రధాన లక్ష్యమని విన్నిక్షణ్డు హానోయి ప్రకటించింది. శాంతి చర్చలలో ప్రతిష్టంభనను తొలగించి దృష్టితో తన వైఖరిని మార్చుకొనడానికి ఉత్తర వియత్నాం సంసిద్ధమౌతున్నదన్న సూచనలు పరోక్షంగా నవని "హానోయి ప్రతినిధివర్గం సభ్యుడు స్పష్టంచేశాడు.

అమెరికా కృతనిశ్చయంపై వున్నట్టు అర్థమౌతున్నదని బోనియట్ అధికార వార్తా సంస్థ టాస్ పేర్కొన్నది.

అమెరికా నాయకుల సంహాసు, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ప్రెసిడెంటు జాన్సన్ అలక్ష్యం చేస్తున్నట్టు అది ఆరోపించింది.

వారిని చర్చల బట్ల చిత్తశుద్ధి సామరస్య పూర్వక వైఖరిని అవలంబించాలని ప్రపంచ ప్రజలు అమెరికాను కోరుతున్నట్టు టాస్ తెలియజేసింది.

హానోయ్ ఉన్నత సైనిక నాయకుని అభిప్రాయం

వాషింగ్టన్, జూన్ 5— వియత్నాం యుద్ధంలో అమెరికా అపజయాన్ని పొందుతున్నదని ఉత్తర వియత్నాం ఉన్నత సైనికనాయకుడు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

కొంతకాలంగా అమెరికా సంసిద్ధం కావడానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ పత్రిక "హనోయ్ టైమ్" ఈ ఇంటర్వ్యూను ప్రచురించింది.

కొంతకాలంలో హానోయి దృష్టివైఖరిని అవలంబించ గలదనడానికి ఇది ఎక్కువ మంచి ఇక్కడ ధైర్య పరిశీలకులు భావిస్తున్నారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు

గత ఏప్రిల్ జరిగిన ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష వ్రాసిన ఫలితాలు ఏడవ తేదీ సంచికలో చెలువడగలవు.

నాగ భూమిలో జనరల్ ఎన్నికలు

అనుకొన్న విధంగా జనవరిలో జరుగునని ముఖ్యమంత్రి వివరణ

కోహిమా జూన్ 5— మొదట అనుకొన్న విధంగా వచ్చే జనవరిలో జనరల్ ఎన్నికలు జరపనున్న రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నట్టు నాగాలాండ్ ముఖ్యమంత్రి టి. ఎస్. అంగామి తెలియజేశారు.

ఎన్నికలను బహిష్కరించాలని కొందరు గ్రామపెద్దల నిర్ణయం విషయాన్నిగురించి ప్రశ్నించగా శ్రీ అంగామి వారి విరోధానికి ప్రజలపై ఏ విధ ఒత్తిడి ప్రభావం లేదని అన్నారు.

జనరల్ ఎన్నికలలో పాల్గొనకుండా వారు ప్రజలను అరికట్టలేరని, వారికి అటువంటి అధికారం లేదని కూడా ఆయన చెప్పారు.

కేంద్ర మంత్రి ఇంటిముందు కార్మికుల ప్రదర్శన

న్యూఢిల్లీ, జూన్ 5— ఎత్తివేయాలని మాన్యాన్ గల హిందుస్థాన్ హౌసింగ్ ఫ్యాక్టరీ కార్మికులు దాదాపు వెయ్యిమంది సోమవారం గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ జగన్నాథ్ రావు జోషీ వద్ద నేటి ఉదయం ప్రదర్శన నిర్వహించారు.

వని పరిస్థితులను మెరుగుపరచాలని, జీతం స్కేళ్ళను పెంచాలని వారు కోరారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 5— విజయవాడలో నేటి ఉష్ణోగ్రత 110 ఫారన్‌హీట్ డిగ్రీలు.

హైదరాబాద్‌లో 105.8 ఫారన్‌హీట్ డిగ్రీలు

1968 జూన్ 6 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సరం
జ్యేష్ఠ శుద్ధ దశమి
వర్జ్యం: సా॥ 6.30 హస్త: రా॥ 7.59
శే వ. రా॥ 8.44 వరకు
" రా॥ 8.22 నుంచి 4.59 "

1968 జూన్ 7 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సరం
జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి
ఏకాదశి: సా॥ 3.54 చిత్త: సా॥ 6.
వర్జ్యం: రా॥ 11.11 నుంచి 12.37 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

దారుణ సంఘటన

మార్టిన్ లూథర్ కింగ్ హత్య జరిగి సరిగా రెండు నెలలైంది. ఇంతలోనే మరొక అమెరికన్ నాయకునిపై హత్యా ప్రయత్నం జరిగడం ఎంత ఘోర సంఘటన! అది ఎంత పాశవికమైనదో, మాటకు మైనదో వర్ణించడానికి మాటలు చాలవు.

ప్రెసిడెంట్లను హత్య చేసిన సంఘటనలు అమెరికాలో వున్నాయి. హత్య చేయడానికి ప్రయత్నాలు జరిగిన ఉదంతాలున్నాయి. కాని, ప్రెసిడెంట్ పదవికి పోటీ చేయనంకల్పించిన వ్యక్తిపై హత్యా ప్రయత్నం జరిగిన సంఘటన లున్నట్టు లేదు.

సెనెటర్ రాబర్ట్ కెనెడీ ప్రెసిడెంట్ కెనెడీ సోదరుడు. ఒక కిరాతకుని తుపాకి గుండుకు ప్రెసిడెంట్ కెనెడీ అయిదేళ్ళ క్రిందట బలి అయిపోయారు. ఈనాడు ఆయన సోదరునిపై ఈ హత్యా ప్రయత్నం జరగడం ఎంత విషాదకరం!

సెనెటర్ కెనెడీ అమెరికా ప్రెసిడెంట్ పదవి ఎన్నికలో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వానికి పోటీ చేస్తున్నారు. కొన్ని చోట ఆయన తన ప్రత్యర్థులపై పెద్ద మెజారిటితో ప్రాథమిక ఎన్నికలలో గెలిచారు. కాలిఫోర్నియా ప్రాథమికలో ఆయనకు డెమొక్రాటిక్ పార్టీ సమర్థన అత్యధికంగా లభించగలదని వెల్లడి అయిన క్షణంలోనే ఆయనపై హత్యా ప్రయత్నం జరిగింది.

తన అగ్ర సోదరుని వలెనే రాబర్ట్ కెనెడీ దృఢమైన వ్యక్తిత్వం కల మనిషి. నిర్మొగమాటి, నిర్భీకుడు. వియత్నాం యుద్ధంలో ప్రెసిడెంట్ జాన్సన్ విధానంపై ఆయన ఇటీవల చేసిన తీవ్ర విమర్శ ఆయన నిర్మొగమాటానికి, నిర్భీకతకు మచ్చుతునక.

ఆయనపై హత్యా ప్రయత్నానికి కారణమేమో ఇంకా తెలియరాలేదు కాని రాజకీయ కారణం వుండి వుంటుందని అనుమానించవచ్చు. ఆయన భావాలు నచ్చనివారు ఆయన ప్రెసిడెంట్ కాకుండా చేయడానికి అమెరికన్ రాజ్యాంగం, అమెరికన్ ప్రజాస్వామ్యం అవకాశమిస్తుండగా, ఆయనను హత్యచేసి తొలగించాలని యత్నించడం దారుణం కాదా!

మేమిది వ్రాస్తున్న సమయానికి సెనెటర్ కెనెడీ పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఆయన ప్రాణాపాయం నుంచి త్వరగా బయటపడాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము.

దేశంలో పరిస్థితి

ఏ రాజకీయ పక్షమైనా అప్పుడప్పుడు ఆత్మ విమర్శ చేసుకోవడం అవసరమే. అందులో కాంగ్రెసు వలె దేశపరిపాలనా బాధ్యత వహిస్తూ అధికారంలో వున్న పార్టీకి అట్టి ఆత్మ విమర్శ మరీ అవసరం.

మొన్న ఢిల్లీలో మూడు రోజులపాటు జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశం ఇటి ఆత్మ విమర్శకే వినియోగపడింది. అది కొందరి కోరికపై ప్రత్యేకంగా జరిగిన సమావేశం. దాన్ని కోరినవారి తరపున శ్రీ ఎస్.ఎస్. మిశ్రా దేశ రాజకీయ పరిస్థితిపై ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. పరిస్థితి నానాటికి క్షీణిస్తున్నదని, జాతి ఐక్యతకు, ప్రజాస్వామ్యానికి భంగకరమైన పరిణామాలు జరుగుతున్నాయని ఆయన తీర్మాన సారాంశం.

ఇది దేశంలో పరిస్థితికి సంబంధించినదైనా, దానికి కారణం కాంగ్రెసు నాయకత్వమనే విమర్శ గర్భితమై వున్నది. అందుచేత కార్యవర్గం తరపున శ్రీ పి. సుబ్రహ్మణ్యం మరొక సవరణ తీర్మానం ప్రతిపాదించడం, దాన్ని ఎ. ఐ. సి. సి. ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

దేశంలో పరిస్థితిపై అధికార తీర్మాన భావానికి, అనధికార తీర్మానానికి పెద్దగా తేడా లేదు. దేశంలో అవాంఛనీయ ధోరణులను అరికట్టడానికి, జాతి సమైక్యాన్ని, సెక్యులరిజంను, సోషలిజంను, ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి కాంగ్రెసు కార్యవర్గం చర్యలు గైకొనాలని అధికార తీర్మానం కోరుతున్నది. అంటే దేశ పరిస్థితి వుండవలసినంత సంతృప్తికరంగా లేదనే కదా అర్థం?

బహుశా ఈ కారణం వల్లనే శ్రీ మిశ్రా తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు. అధికార తీర్మానం తనకు సంతృప్తి కలిగించినట్టు ప్రకటించారు. ఏమైనా సమావేశంలో ప్రసంగాలు సిర్మొగమాటంగా వున్నట్టే భావించాలి.

దేశంలో పరిస్థితి నానాటికి క్షీణిస్తున్నదా, లేక ఇదివరకే క్షీణించివున్న పరిస్థితి నానాటికి మెరుగుపడుతున్నదా అనేది దృక్పథాల వైరుధ్యం మీద ఆధారపడిన విషయం. విమర్శకులకు అది నానాటికి క్షీణిస్తున్నట్టు కనిపడుతున్నది. పరిపాలనాబాధ్యత వహించిన శ్రీ మొరార్జీ దేశాయి వంటి వారికి మెరుగుపడుతున్నట్టు కనిపిస్తున్నది.

కొంతకాలం క్రిందట ముఖ్యంగా జనరల్ ఎన్నికలకు ముందు, ఆతరువాత, పరిస్థితి నిజంగా నిరాశాజనకంగా వున్నదనే చెప్పకతప్పదు. అప్పుడు దేశం ఒక పెద్ద ఆర్థిక సంక్షోభంలో వుంది. దానికి రాజకీయ సంక్షోభం కూడా తోడైంది. ఇప్పుడు పరిస్థితి అంత సంక్షోభంగా లేనట్టు కనిపిస్తున్న మాట నిజమే. ఆర్థిక మాంద్యం తిరోముఖంపట్టి, వ్యవసాయోత్పత్తి పరిస్థితి మెరుగైంది. రాజకీయంగా కాంగ్రెసు వైపు ప్రజాభిమానం మొగ్గుతున్నట్టు కొన్ని సూచనలు కనిపిస్తున్నాయి.

అయితే, ఈ పరిస్థితి పూర్తిగా ఆశావహంగా వున్నదా అంటే అవునని ఖండితంగా చెప్పడం కష్టం. దేశంలో అవాంఛనీయ ధోరణులు, జాతి సమైక్యానికి, ప్రజాస్వామ్యానికి, ముఖ్యంగా సెక్యులరిజానికి హానికరమైన పరిణామాలు జరుగుతున్న వనడంలో సందేహం లేదు. మహారాష్ట్రలో శివసేన, అస్సాంలో లచిత్ సేన, మద్రాసులో తమిళ సేన — ఇంకా ఎన్నో విధాలుగా ఛాదరకాల విచ్ఛిన్నకర ధోరణులు ప్రబలి. ప్రజలను పెడత్రోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నాయి. మత వైషమ్యాలు తలెత్తుతున్నాయి. ఒక వంక కమ్యూనిస్టు అతివాదుల విద్రోహకర చర్యలు సాగుతున్నాయి.

అధికార భాషా వివాదం ప్రస్తుతానికి ఉపశమించినటు తోస్తున్నప్పటికి, ఈ సమస్యపై కేంద్రప్రభుత్వం ఇంకా ఒక విస్పష్ట విధానాన్ని రూపొందించవలసే వుంది. అటి విధానం రూపొందనంత కాలం, అది హిందీ, నాన్-హిందీ ప్రాంతాలవారికి ఆమోదయోగ్యం కానంతకాలం సంతృప్తి వహించి వుండడానికి వీలులేదు. ఏ క్షణంలోనైనా అది తిరిగి తలెత్తే ప్రమాదం వున్నది.

అందుచేత శ్రీ మొరార్జీ దేశాయి ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఒక్క పేరు ఎక్కువ ఆశాభావాన్ని వెల్లడించారేమో నని పించక తప్పదు. ఫ్రాన్సు ఉదాహరణను కొందరు తీసుకురాగా అది సరికాదని ఖండించడం కూడా జరిగింది. కాని, ఫ్రాన్సులో కూడా సంక్షోభం చెలరేగే వరకు పరిస్థితి ప్రశాంతంగా వున్నట్టే కనబడింది. పైగా, పెక్కు దేశాలలో కంటె ఆర్థికంగా, రాజకీయంగా పరిస్థితి సుస్థిరంగా వున్నది. అయినప్పటికి ఒక్కసారిగా పప్పళ్ళవాన్ని పోలిన పరిణామాలు సంభవించాయి.

అందుచేత, ప్రస్తుతం మన దేశంలో పరిస్థితులు మెరుగవుతున్నవని ఔదాసీన్యం వహించి వుండడం ఎత్తైన ప్రమాదకరం. కడచిన రెండు మూడేళ్ళలో మన దేశంలో జరిగినంత విపరీతమైన పరిణామాలు అంతకు మున్నెన్నడూ జరగలేదు. పరిస్థితి అదుపు తప్పిపోనిమాట నిజమే. కాని, ఇకపై ఎప్పుడూ పరిస్థితి ప్రభుత్వం చేతిలో సురక్షితంగానే వుంటుందని ఔదాసీన్యం వహించడం అవివేకం. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుండవలసిందే.

ఎ. ఐ. సి. సి. అమోదించిన తీర్మానం అమలుకు మార్గాలను సూచించడానికి ఒక కమిటీని నియమిస్తున్నట్టు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ప్రకటించారు. ఇదివరకే ఇలాగే ఎన్ని సార్లో జరిగింది. ప్రతిసారి తీర్మానాల అమలుకు మార్గాలను సూచించడానికి కమిటీలను నియమించడం ఒక పరిపాటి అయింది. అయినా, ఏమీ జరిగిన పాపానపోలేదు. ఈ సారి కూడా అలాగే జరిగితే, ఇప్పుడు ఇంత అట్టహాసంగా ఢిల్లీలో జరిగిన ఎ. ఐ. సి. సి ప్రత్యేక సమావేశం వృథాగా జరిగినదే కాగలదు.

కృష్ణ, గోదావరి డెల్టాలు — మురుగు సమస్య నివారణకు సన్నాహాలు

ఆంధ్రప్రదేశ్‌ను ధాన్యాగారంగా భారతదేశం పరిగణిస్తున్నది. అందులో కృష్ణ, గోదావరి డెల్టాలు ప్రధాన కేంద్రాలుగా పరిగణింపబడుతున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో 2 కోట్ల 87 లక్షల ఎకరాలు సాగులవుతుంటే 80 లక్షల ఎకరాలు అంటే 30 శాతం నీటి వాడుదల కింద పరిసాగు అవుతున్నవి. అందులో దాదాపు 26 లక్షల ఎకరాలు ఈ రెండు డెల్టాల్లోనే పరిసాగు చేయబడుతున్నది. జపానులో సాగులయ్యే పరిసాగు అంత ప్రాంతం మనం సాగుచేస్తున్నా జపానులో 80 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతుంటే ఆంధ్రప్రదేశంలో 43 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నవి. అంటే సగం మాత్రమే దాదాపు పాతికేళ్ళ క్రితం గణనీయంగా వున్నాం అన్న మాట. అక్కడ ఎరువులు పుష్కలంగా వేస్తున్నారు. మురుగు కాల్వల సమస్య పరిష్కరించుకున్నారు. మనకు మురుగు సమస్యలు లేని ఎగువ ప్రాంతాలలో ఎకరానికి 1000 కిలోగ్రాములు ఉత్పత్తి పాతికుంటుంటే దిగువ ప్రాంతాలలో మురుగు నీటి పారుదల లేక వంట తక్కువ పండుతుంటే పండిందంతా నీటిపాలు అయిపోతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, గోదావరి డెల్టాలకింద మురుగు కాల్వలు రైతులు, ప్రజలు నిర్మించుకున్నారు. కొత్తలో సంవత్సరం కృష్ణా జిల్లాలో నీ పంట నష్టమైన గోదావరి జిల్లాలో నీ కనీసం రెండు సంవత్సరాలకొకసారి ఎదో ఒకచోట పొంగడం, ఏటా నష్టపోతున్నదీ లేదు. ఈ పరిస్థితులు మేధావులంగా బెజవాడ, తమ్మిలేరు మొదలగునవి. వాటితోపాటు రామిలేరు, గుంటూరు, యనమదుర్రు (యుర్రకాల్వ)లవల్ల కృష్ణా, గోదావరి, జిల్లాలలో బెజవాడ, విజయవాడ, నిడదవోలు, గుడివాడ, పెడనలూరు, భీమవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం ఏలూరులలో పైన పేర్కొన్నట్లుగా మురుగునీరు నైనా నిల్వనివ్వకపోతున్నవి. వీటికి పాటు కైకలూరులో రెండు మురుగు కాల్వలు, మోటూరు తుమ్మడియ్యం, పెదపాడు, పట్టూరు, ముదినేపల్లి, ఎండకోడు, పెద్దాపురం, పశ్చిమ గోదావరి, మురుగులున్నాయి. దమ్మపేట, ఎద కొమ్ములేరు, నిన్నవాగువరం, ముంగళగోడు, ఉద్దాం, నాగదిండి ముంగిపేసున్నవి. ఎంతలేసి నష్టం కలిగిస్తున్నదీ రైతులు, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కొన్నాళ్ళు దిగ్భ్రాంతం అయిపోతున్నవి.

గుంటూరు జిల్లాలో తెనాలివద్ద పేర్నాడ తుంగభద్ర, రేపల్లె తాలూకాలో రేపల్లె కాల్వ పట్టిపోలు కాల్వ, బాపట్ల తాలూకాలో పిల్లిమడి, రొంపేరు, పేటేరు, కొల్లిమర్ల ప్రధానమైనవి అన్ని ఎక్కువ నీరు పోయేదారి లేక డెల్టా అంతా ఒక జలమయం అయి పంటలను నష్టపరుస్తున్నవి. అందువల్ల ఉత్పత్తి 1959-60లో సు 50,478. 1960-61లో 38,117, 1961-62లో 2 00 863 1962-63లో 875000 రూపాయలు రెమిషనులు ఇవ్వడం జరిగింది. 3 42 కోట్ల రూపాయల పంట నష్టం అయింది. పేటేరులో రామన్న నాగార్జున ప్రాజెక్టు క్రింద మురుగు గుండ్లమ్మలో కలపకపోతే మరింత ప్రమాదం కలిగించి అవకాశం వుండనే వున్నది.

ఇక గోదావరి డెల్టా కింద వున్న పెంట్రల్, తూర్పు డెల్టాలను శంకరగూడెం, గారంకాలు, ఎగువ దిగువ కాకి, వృద్ధ గౌతమి, తూనివరం, పసలపూడి విస్పిలమ్మక కాల్వ మురుగు కాల్వలు పెంట్రల్ డెల్టాలలోను, పిఠాపురం, తుని బాగా మురుగు కాల్వలు తూర్పు డెల్టాలలోను పందలాది వేలాది ఎకరాలను ముంపులో ముంచివేస్తున్నవి.

ఈ అన్ని మురుగు కాల్వల పటంగా ఈ గోదావరి, కృష్ణ డెల్టాలలో 1955 నుంచి 1964 మధ్య గల పది సంవత్సరాలలో కలిగిన నష్టం ఈ క్రింది విధంగా వుంది.

10 సంవత్సరాలలో మురుగువల్ల కృష్ణ, గోదావరి డెల్టాలకు నష్టం

డెల్టా	నష్టం ఎకరాలు	ఉన్నం ధాన్యం	నష్టపు రూపాయల్లో
కృష్ణ పశ్చిమ డెల్టా (గుంటూరు)	639274	479456	18,2193 000
కృష్ణ తూర్పు డెల్టా (కొలేరుతో)	988(3)	425035	16,15,13,000
గోదావరి పశ్చిమ డెల్టా (ప. గో. జిల్లా)	330906	248190	94,30,700
గోదావరి సెంట్రల్ డెల్టా (కోనసీమవగైరా)	211161	158387	60 188,000
గోదావరి తూర్పు డెల్టా (తూ. గో. జిల్లా)	336550	239911	10,39,84,000
మొత్తం.	21 34 623	16 00 951	60 86 85 000

పై సంవత్సరాలలో 21 లక్షల ఎకరాల నష్టం కావడం 16 లక్షల టన్నుల ధాన్యం పోవడం 60 కోట్ల రూపాయలు రైతాంగానికి దక్కకపోవడం నష్టం

శ్రీ
వావిలాల
గోపాలకృష్ణయ్య

కావడం జరిగింది. సంవత్సరానికి 6 కోటి రూపాయలు ఎదో ద్రవ్యం అన్నపోయేవి గత్యంతరం లేకుండా పోయింది.

దీని విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలికంగా పుండిపోవడం జరిగింది కి లేక ప్రజలు మొత్తుకున్నా అరణ్య రోదనే అయింది. గుంటూరు జిల్లా రైతాంగం కృష్ణాజిల్లా రైతాంగం ఉభయగోదావరి జిల్లా రైతాంగం స్థానిక సమస్యగా అందోళన సాగించాయి కాని దేశంలో ప్రభుత్వంలో కదలిక రాలేదు. చివరకు 1964 లో జరిగిన ఘోర వరదల పరిణామంగా ఈ ప్రాంతాలన్ని జలమయం అయిపోయి మాదర్లపల్లి 30 మంది మునిగిపడడం జరిగి ఈ పై ప్రాంతాలన్ని రహదారి అగ

ఎ. ఐ. సి. సి. సమావేశం

నాయకుల నిర్ణయం పట్ల సభ్యుల సంతృప్తి

ప్రత్యేక సమావేశం వల్ల ప్రయోజనం చేకూరినదని శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 6—

రాజకీయ పరిస్థితిపై ఎ. ఐ. సి. సి. లో చర్చించిన తీర్మానాన్ని కార్యరూపానికి ఎంపిస్తామని హైకమాండ్ చేసిన నిర్ణయం పట్ల అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు నేడు తమ సంతృప్తిని వెలిబుచ్చారు.

ఆ విధంగా చేయడం మూలంగా, రాజకీయార్థిక పరిస్థితులలో నెలకొనియున్న ఇబ్బందులకు తగిన పరిష్కార మార్గాలను రూపొందించడానికి తోడ్పడుతుందని భావిస్తున్నారు.

"క్షీణిస్తున్న రాజకీయ పరిస్థితి" చర్చించాలని తీర్మానం ప్రతిపాదించిన శ్రీ ఎస్. ఎన్. మిశ్రా కూడా "తమకోర్కెలు పూర్తిగా నెరవేరినందున, చర్చలు తమకు పూర్తి సంతృప్తి నిచ్చాయి" అని తెలియజేశారు.

కాని శ్రీ విభూతి మిశ్రా మాత్రం అసంతృప్తి వెల్లడించారు. తీర్మానాన్ని "మామూలుగా" చర్చించారని, అందువల్ల అది "తనకు పూర్తి సంతృప్తి నివ్వలేదని" తెలియజేశారు. కాంగ్రెస్ పార్లమెంటరీ వారి మాజీ కార్యదర్శి శ్రీ రామార్థ్, "చర్చ మూలంగా లభించిన ఫలితం రాలేదని" తెలియజేశారు.

యు. ఎన్. ఐ. ఏజెన్సీ ప్రశ్నలకు సమాధానం చెబుతూ వారు పై విషయాలను తెలియజేశారు.

మద్రాసు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం సమాధానం చెబుతూ, చర్చలు ఆశక్తిదాయకంగాను, ఉపయోగకరంగాను వున్నాయన్నారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ, సభ్యులు చేసిన సూచనలు నిర్మాణయుతంగా వున్నాయన్నారు.

శ్రీ మిశ్రా సమాధానం

10 గంటలకు జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీ ఎస్. ఎన్. మిశ్రా సమాధానం చెబుతూ వర్కింగ్ కమిటీలోనున్న శ్రీ సుబ్రహ్మణ్యం పంపిన ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ తీర్మానాన్ని తాను ఆమోదిస్తున్నానని చెప్పారు.

రాజకీయ పరిస్థితి క్షీణించినదన్న తన తీర్మానాన్ని తిరస్కరించుకోలేదు రిజిస్టేషనిస్టుల తీర్మానాన్ని వర్కింగ్ కమిటీ స్థూలంగా ఆమోదించినదని, ప్రత్యేక సమావేశంవల్ల ప్రయోజనం కొనసాగినదని అయన అన్నారు.

అధికార తీర్మానాన్ని ఆమోదిస్తూ సాంఘిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాన్ని ఏ మేరకు అమలు జరుపుతూ వచ్చిన సమావేశంలో పరిశీలించడానికి తాము సిద్ధంగా వుండగలమని శ్రీ మిశ్రా అన్నారు.

సంస్థను బలిష్ఠవంతం చేయడంలో ప్రత్యేక సమావేశం జరుపుట నాదించబడినదని శ్రీ మిశ్రా చెప్పారు.

ఫ్రాన్సుల పరిస్థితి ప్రస్తావన

చర్చ సందర్భంలో ఎక్కువగా సభ్యులు ఫ్రాన్సుల రాజకీయ అశాంతిని గురించి ప్రస్తావించారు. కాంగ్రెసువారు తన సందేశం ఇక్కడదక్కుకోలేకపోతే తన ఇండియా ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా అట్టి పరిస్థితులనే ఎదుర్కొనవలసి రావచ్చునని వారు హెచ్చరించారు.

పారిసులో పరిస్థితిని గురించి ఇందిరా గాంధి పత్రికలకు ప్రకటించిన యుద్ధ వాతావరణం గురించి ప్రస్తావించారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప హామీ ఇచ్చారు.

దీన్ని అమలు జరిపడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయగలమని, ఇందులో అన్ని పక్షాలవారికి ప్రాతినిధ్యం వుండగలదని శ్రీ నిజలింగప్ప హామీనిచ్చారు.

రాజకీయ పరిస్థితి చర్చకు రావడంతో యువకులు తమకంటె సమర్థవంతమైన తత్వంతో వున్నారని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

వారు పేర్కొన్న అంశాలు ప్రతి కాంగ్రెసు కార్యకర్తను ఆందోళన పరుస్తున్నదని అన్నారు.

సభ్యులకు విజ్ఞప్తి

సభ్యులు తమకు ప్రాంతాలకు వెళ్ళి నిర్మాణాత్మక కృషి చేయాలని, దేశం ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ప్రజలను విద్యావంతులు చేయాలని అయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెసు కార్యకర్తలపై బాధ్యత ఎడినదని శ్రీ నిజలింగప్ప ఉద్ఘాటించారు.

చర్చ వివరాలు

శ్రీ పట్టాభి మిర్ క్వాక్రిమ్ (ఇ. కి.) ప్రసంగిస్తూ, కాశ్మీర్ కాంగ్రెసును రద్దుపరచి శ్రీ షేక్ అబ్దుల్లాతో మాట్లాడడానికి కేంద్ర నాయకత్వం నిరాకరించాలని కోరారు. భారత రాజ్యాంగ పరిధిలో జమ్మూ, కాశ్మీరుకు మరింత స్వపరిపాలనాధికారం ఇవ్వాలని కొంతమంది చేసిన సూచనలపట్ల దోరణి, వ్యతిరేకంగా వుండి కాంగ్రెస్ సమ్మతంతంగా నడిచేయడంలో అడ్డంకులు కలిగిస్తోందని ఆరోపించారు.

శ్రీ నాగన్నగౌడ్ (మైసూరు) మాట్లాడుతూ, ఎ. ఐ. సి. సి. కార్యాలయాన్ని పునర్వ్యవస్థీకరించాలని, కాంగ్రెసు వారుం వ్రవర్తనా నిబంధనావళిని తయారుచేయాలని సూచించారు.

వర్కింగ్ లో ఎవరులకు ఎన్నికలు, కాసనవర్గాలకు, పార్లమెంటులకు, మంత్రులకు గాను అభ్యర్థులను ఎన్నుకోవడం వలన పొరపాటుగా సంస్థలో అశాంతి ఏర్పడిందన్నారు.

అన్ని తలను బట్టి ఈ ఎన్నికలు జరిగేటట్టు ప్రయత్నం చేయాలని అయన సూచించారు.

శ్రీ టి. ఎం. టాండన్ (సభ్యప్రదేశ్) ప్రసంగిస్తూ, క్రియాశీల సభ్యులందరూ తమ అస్తులను ప్రకటించాలని కోరాలని, అప్పుడప్పుడు వారి ఆస్తులను రెగ్యులరుగా ఉపయోగించే విధి విధానాన్ని హైకమాండ్ చేయాలని చెప్పారు.

ధనికులు మరింత ధనికులు అవుతున్నారని, పెట్టుబడిదారులు, ఇతరులు దన్నుకొని దగినంతగా సమ్మతులు వేస్తున్నారని అయన ఫిర్యాదు చేశారు.

పేద, మధ్యతరగతి ప్రజలు బాధపడుతున్నారని అధికారంలో వున్న పార్టీపట్ల అసంతృప్తి చెందివున్నారని అయన చెప్పారు.

శ్రీ సుల్తాన్ సింగ్ (హర్యానా) మాట్లాడుతూ, ఒడ్డుకు ద్రోహం చేసినవారికి తమ రాష్ట్ర ప్రజలు పరియైన సమాధానం చెప్పారని, అందువలన కాంగ్రెసు పెద్ద విజయాలు సాధించిందని తిరిగి పార్టీ ప్రజలలో ఎలుకలుగ ఏర్పాటుకు వలసిన అవసరం వుందని వారు వ్యవహరాలను ఎదుర్కోవాలని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను వారికి అయిన తెలియ పరిష్కరిస్తే దానివల్ల సాధించవచ్చునని అయన చెప్పారు.

హర్యానా మార్పుతరం ఎన్నికలలో గాని, మరోకచోట ముందుసరి ఎన్నికలలో గాని పాల్గొంటున్న విషయాలకు అంత ప్రాముఖ్యత ఇవ్వబడదని తాను అభిప్రాయపడుతున్నట్టు చెప్పారు.

శ్రీ సి. ఎం. పి. ఫెన్ (కేరళ) మాట్లాడుతూ, రాష్ట్రము పరిస్థితి క్షీణిస్తున్నదని చెప్పడం వాస్తవం కాదన్నారు.

పార్టీ పరిధిలోనే పార్టీ అత్యవసర సమావేశం జరగాలని రిజిస్టేషన్ పరిధిలో దుర్వినియోగ పరిచారు. గత రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు ఎందుకూ పనికిరావన్నారు.

శ్రీ ఇందర్ దండ్రజైన్ (మధ్యప్రదేశ్) ప్రసంగిస్తూ, ఐదేళ్ల ఫలితాలు వ్యవసాయ ఎగుమతులను తగ్గించడం ద్వారా పరిశ్రమలకు సమస్య పరుగుదలను పరిష్కరించవచ్చునని సూచించారు.

ఎంపీ ప్రతినిధి శ్రీ గిమాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్ మాట్లాడుతూ, పాక్షిక లక్ష్యం నుంచి ఈ దేశం తప్పించుకోవాలని ఈ విషయాన్ని గాంధిజి ప్రబోధించారని, నెహ్రూ అనుచరులు ఎన్నికలు అందువలన అమరాన్ని కాంగ్రెసు అనుసరించి తీరాలని చెప్పారు.

మతతత్వం కొంతమంది కాంగ్రెసు వాదులను కూడా నోక్కింది. శ్రీ ఎస్. కె. పాటిల్ కన్వీనరుగా మతతత్వంపై కార్యవర్గం ఏర్పాటుచేసిన కమిటీ ముందు ఎన్ని చేయవలసిన కోరారు.

పేదలకు న్యాయం కలిగించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఆర్థిక ఎత్తుకోలు అమలులో జరిగింది పాలా కొద్ది మార్పులు సరి. బ్యాంకులను ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవాలన్న విషయాలు ప్రజలలో ఆశలు కలిగించినవి అన్నారు.

శ్రీ నిజలింగప్ప హామీ

ఎ. ఐ. సి. సి. నేడు ఆమోదించిన తీర్మానాన్ని వర్కింగ్ కమిటీ సాధ్యమైనంత త్వరలో అమలు జరుపగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప హామీ ఇచ్చారు.

దీన్ని అమలు జరిపడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయగలమని, ఇందులో అన్ని పక్షాలవారికి ప్రాతినిధ్యం వుండగలదని శ్రీ నిజలింగప్ప హామీనిచ్చారు.

రాజకీయ పరిస్థితి చర్చకు రావడంతో యువకులు తమకంటె సమర్థవంతమైన తత్వంతో వున్నారని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

వారు పేర్కొన్న అంశాలు ప్రతి కాంగ్రెసు కార్యకర్తను ఆందోళన పరుస్తున్నదని అయన చెప్పారు.

సభ్యులకు విజ్ఞప్తి

సభ్యులు తమకు ప్రాంతాలకు వెళ్ళి నిర్మాణాత్మక కృషి చేయాలని, దేశం ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ప్రజలను విద్యావంతులు చేయాలని అయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెసు కార్యకర్తలపై బాధ్యత ఎడినదని శ్రీ నిజలింగప్ప ఉద్ఘాటించారు.

చర్చ వివరాలు

శ్రీ పట్టాభి మిర్ క్వాక్రిమ్ (జె. కె.) ప్రసంగిస్తూ, కాశ్మీర్ కాంగ్రెసును రద్దుపరచి శ్రీ షేక్ అబ్దుల్లాతో మాట్లాడడానికి కేంద్ర నాయకత్వం నిరాకరించాలని కోరారు. భారత రాజ్యాంగ పరిధిలో జమ్మూ, కాశ్మీరుకు మరింత స్వపరిపాలనాధికారం ఇవ్వాలని కొంతమంది చేసిన సూచనలపట్ల

కొంతమంది కేంద్రప్రభుత్వ మంత్రులు డి. ఎం. కె. ప్రభుత్వం పట్ల చూపిస్తున్న

అయన తన విచారాన్ని వెలిబుచ్చారు. (ఈ సందర్భంలో అయన కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అభిప్రాయాలను తెలియజేశారు.

రాష్ట్రాంగంలో జమ్మూ, కాశ్మీరుకు ఇచ్చిన స్వపరిపాలనను కుదించకూడదని అయన చెబుతూ, ఎలెక్షన్ కమిషన్, ఎస్. ఎన్. మిశ్రా కూడా "తమకోర్కెలు పూర్తిగా నెరవేరినందున, చర్చలు తమకు పూర్తి సంతృప్తి నిచ్చాయి"వని తెలియజేశారు.

కాని శ్రీ విభూతి మిశ్రా మాత్రం అసంతృప్తి వెల్లడించారు. తీర్మానాన్ని "మామూలుగా" చర్చించారని, అందువల్ల అది "తనకు పూర్తి సంతృప్తి నివ్వలేదని" తెలియజేశారు. కాంగ్రెసు పార్లమెంటరీ వారి మాజీ కార్యదర్శి శ్రీ రామార్థ్, "చర్చ మూలంగా లభించిన ఫలితం రాలేదని" తెలియజేశారు.

యు. ఎన్. ఐ. ఏజెన్సీ ప్రశ్నలకు సమాధానం చెబుతూ వారు పై విషయాలను తెలియజేశారు.

మద్రాసు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం సమాధానం చెబుతూ, చర్చలు ఆసక్తిదాయకంగాను, ఉపయోగకరంగాను వున్నాయన్నారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ, సభ్యులు చేసిన సూచనలు నిర్మాణయుతంగా వున్నాయన్నారు.

శ్రీ మిశ్రా సమాధానం

10 గంటలకు జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీ ఎస్. ఎన్. మిశ్రా సమాధానం చెబుతూ వర్కింగ్ కమిటీలోనున్న శ్రీ సుబ్రహ్మణ్యం పంపిన ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ తీర్మానాన్ని తాను ఆమోదిస్తున్నానని చెప్పారు.

రాజకీయ పరిస్థితి క్షీణించినదన్న తన తీర్మానాన్ని తమసంవారించుకోలేదు రిజిస్టేషనిస్టుల తీర్మానాన్ని వర్కింగ్ కమిటీ స్థూలంగా ఆమోదించినదని, ప్రత్యేక సమావేశంవల్ల ప్రయోజనం కొనసాగినదని అయన అన్నారు.

అధికార తీర్మానాన్ని ఆమోదిస్తూ సాంఘిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాన్ని ఏ మేరకు అమలు జరుపుతూ వచ్చిన సమావేశంలో పరిశీలించడానికి తాము సిద్ధంగా వుండగలమని శ్రీ మిశ్రా అన్నారు.

సంస్థను బలిష్ఠవంతం చేయడంలో ప్రత్యేక సమావేశం జరుపుట నాదించబడినదని శ్రీ మిశ్రా చెప్పారు.

ఫ్రాన్సుల పరిస్థితి ప్రస్తావన

చర్చ సందర్భంలో ఎక్కువగా సభ్యులు ఫ్రాన్సుల రాజకీయ అశాంతిని గురించి ప్రస్తావించారు. కాంగ్రెసువారు తన సందేశం ఇక్కడదక్కుకోలేకపోతే తన ఇండియా ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా అట్టి పరిస్థితులనే ఎదుర్కొనవలసి రావచ్చునని వారు హెచ్చరించారు.

పారిసులో పరిస్థితిని గురించి ఇందిరా గాంధి పత్రికలకు ప్రకటించిన యుద్ధ వాతావరణం గురించి ప్రస్తావించారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప హామీ ఇచ్చారు.

దీన్ని అమలు జరిపడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయగలమని, ఇందులో అన్ని పక్షాలవారికి ప్రాతినిధ్యం వుండగలదని శ్రీ నిజలింగప్ప హామీనిచ్చారు.

రాజకీయ పరిస్థితి చర్చకు రావడంతో యువకులు తమకంటె సమర్థవంతమైన తత్వంతో వున్నారని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

వారు పేర్కొన్న అంశాలు ప్రతి కాంగ్రెసు కార్యకర్తను ఆందోళన పరుస్తున్నదని అయన చెప్పారు.

సభ్యులకు విజ్ఞప్తి

సభ్యులు తమకు ప్రాంతాలకు వెళ్ళి నిర్మాణాత్మక కృషి చేయాలని, దేశం ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ప్రజలను విద్యావంతులు చేయాలని అయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెసు కార్యకర్తలపై బాధ్యత ఎడినదని శ్రీ నిజలింగప్ప ఉద్ఘాటించారు.

చర్చ వివరాలు

శ్రీ పట్టాభి మిర్ క్వాక్రిమ్ (జె. కె.) ప్రసంగిస్తూ, కాశ్మీర్ కాంగ్రెసును రద్దుపరచి శ్రీ షేక్ అబ్దుల్లాతో మాట్లాడడానికి కేంద్ర నాయకత్వం నిరాకరించాలని కోరారు. భారత రాజ్యాంగ పరిధిలో జమ్మూ, కాశ్మీరుకు మరింత స్వపరిపాలనాధికారం ఇవ్వాలని కొంతమంది చేసిన సూచనలపట్ల

కొంతమంది కేంద్రప్రభుత్వ మంత్రులు డి. ఎం. కె. ప్రభుత్వం పట్ల చూపిస్తున్న

భాషావిధాన తీర్మానం

ప్రధానికి తమిళనాడు విద్యార్థి నాయకుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 6— హిందీయేతర ప్రాంతాలవారి భయాందోళనలను తొలగించేందుకు భాషా విధాన తీర్మానాన్ని తొందరలో సవరించాలని తమిళనాడ్ స్టూడెంట్స్ కాంగ్రెస్ కన్వీనర్, ఎ. ఐ. ఎ. సి. సభ్యుడు అయిన శ్రీ ఎ. రామమూర్తి నేడు ఇక్కడి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని కోరారు.

విద్యాసంస్థలు త్వరలో తెరవబోతున్నందున, కేంద్ర ప్రభుత్వ నాయకులు హిందీయేతర ప్రాంత నాయకులను కలుసుకొని, భాషా విధాన తీర్మానానికి అవసరమైన సవరణలు చేయాలని అయన ప్రధానిని కోరినట్టు తెలుస్తున్నది. ఆ తీర్మానాన్ని సవరించాలని గత డిసెంబరులో విద్యార్థులు ఆందోళన చేశారు.

మద్రాసు ఎ. ఐ. సి. సి. సమావేశం

గోవాలో జరుగుతుందని శ్రీ నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 6— అఖిలభారత కాంగ్రెస్ కమిటీ వర్షా సమావేశం గోవాలో జరుగుతుంది.

మూడు రోజులపాటు జరిగిన ఎ.ఐ.సి.సి సమావేశం ముగింపులో కొద్ది నిముషాల ముందు ఈ విషయాన్ని అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ప్రకటించారు.

సమావేశం లేదీ నిర్ణయించలేదుగాని, సెప్టెంబరు నెలలో జరగవచ్చునని తెలుస్తున్నది.

రాబర్ట్ కెనెడీపై హత్యాప్రయత్నం

(1 వ పేజీ తరువాయి)

కొనిన నల్లజాతుల యువకుని పోలీసులు అరెస్టు చేశారు.

అంబులెన్సులో ఆస్పత్రికి కొనివెళ్ళబడినప్పుడు కెనెడీ స్పృహలో వున్నట్టు లేదని అయన ఎన్నికల ప్రచార సహాయకుడు జోలా హార్ తెలియజేశారు.

పెనెట్రేటర్ కెనెడీ సోదరుడు అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీ కూడా అయిదేళ్ళ క్రితం తుపాకి కాల్పులకు గురియై అకస్మాత్తుగా మరణించారు.

వంటగదిపై రక్తపు మడుగు

వంటగది వద్ద కాంక్రీట్ చేయబడిన నేలపై గడ్డకట్టిన రక్తపు మడుగు వున్నది.

డాక్టరీ ప్రకటన

పెనెట్రేటర్ కెనెడీపై కాల్పులు జరిగిన వెంటనే అయనకు చికిత్సచేసిన డాక్టర్ రాబర్ట్ కెనెడీకి తలకు గాయం తగిలినట్టు అయితే "హృదయ స్పందన"లు గానే వున్నట్టు తెలియజేశారు

"అయన పరిస్థితి విషమంగా వున్నట్టే నేను చెప్పవలసి వస్తుంది" అని డాక్టర్ మిల్లర్ అన్నారు.

కెనెడీ నాడి "వేగంగా కొట్టుకొంటున్నట్టు" అయితే నాడి బలంగానే వున్నట్టు డాక్టర్ చెప్పారు.

కెనెడీ సతీమణి విషణ్ణత

సెనెటర్ కెనెడీ సతీమణి ఎథెల్ ప్రస్తుతం గర్భవతి. ఆమెపదకొండవ బిడ్డను కనబోతున్నది. శ్రీమతి ఎథెల్ తన భర్తను ఆస్పత్రికి తీసుకొని వెళ్ళడానికి పూర్వం ఆయనవద్ద మోకరించివున్నది.

ఆమె విషణ్ణవదనంతో దిగ్భ్రాంతి చెందినది.

కాల్పులు జరిపిన వ్యక్తి వినియోగించినది చిన్న తుపాకిగాని, బహుశా పిస్తోలు గాని అయివుండ వచ్చునని, స్వల్ప మాత్రం వ్యవధి కూడా లేకుండా వెంట వెంటనే కాల్పులు జరిపినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

జాక్విలిన్ కెనెడీ దిగ్భ్రాంతి

తన మరిది సెనెటర్ రాబర్ట్ కెనెడీపై జాన్ ఎంజెల్స్‌లో కాల్పులు జరిగినట్టు, హత్యాప్రయత్నం జరిగినట్టు తెలిసిన వెంటనే శ్రీమతి జాక్విలిన్ కెనెడీ దిగ్భ్రాంతి చెందారు.

"నేను నమ్మలేకున్నాను. అలా జరగడానికి వీలులేదు. ఇంకా ఏమి జరిగిందో చెప్పండి" అని ఆమె అన్నట్టు శ్రీమతి కెనెడీ సోదరి చెప్పారు.

కాల్పులు జరిగిన వెంటనే హోటల్‌ను శాంతి భద్రత నిర్వహించే అధికారులు చుట్టుముట్టినట్టు పోలీసులు తెలియజేశారు.

మరి ముగ్గురిని స్ట్రెచర్లపై తీసుకొని వెళ్ళినట్టు కొందరు చెబుతున్నారు.

అరెస్టు చేయబడిన వ్యక్తి లాటిన్ పోలికగా కనబడుతున్నాడని, తన వద్దగల అడుగుళ్ళ రివాల్వర్ భాగ్ అయిన తర్వాత విక్షిప్తపు మాటలు చూస్తున్నాడని తెలియజేశారు.

వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ జాన్సన్‌ను నిద్రలేపి ఈ సంఘటనను గురించి చెప్పారట. అయితే అయన వెంటనే ఏ ప్రకటన చేయలేదు.

డాక్టర్లు కెనెడీ పరిస్థితి విషమంగా వున్నట్టు చెప్పినప్పటికీ, అయన పత్రికా కార్యదర్శి పరిస్థితి "మెరుగు"గానే వున్నట్టు విలేకరులతో చెప్పారు.

అరెస్టుచేయబడిన వ్యక్తి జెసీగర్ అని, అతని వయస్సు 23 సంవత్సరాలని గుర్తించినట్టు తెలియజేశారు.

పెనెట్రేటర్ కెనెడీపై కాల్పులు జరిగిన వార్త తెలిసిన వెంటనే వాటికన్ అతి కాదులు "తీవ్ర విచారం" వ్యక్తం చేశారు.

పోప్ పాల్ చెప్పిన శాంతి, సహృద్భావాలకు ఇది ఏ మాత్రం తోడ్పడబోదని వారు అన్నారు.

కెనెడీకి రెండు చోట్ల గాయాలు తగిలినట్టు, ఒకటి తలమీద, మరొకటి కుడి భుజం మీదనని అస్పత్రి సిబ్బందికి చెందిన ఒకరు తెలియజేశారు.

నగరంలో శాంతిని కాపాడండి

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5— నగరంలో శాంతియుత వాతావరణం ఏర్పరచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నేడు నగర పౌరులకు విజ్ఞప్తి చేశారు.

విషాదకరమైన సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేస్తామని కూడా అయన హామీనిచ్చారు.

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే అయన ఎత్తికా విలేకరులతో మాట్లాడుతూ అయనపై విజ్ఞప్తి చేశారు.

పూర్తి శాంతి నెలకొల్పడంలో తోడ్పడడానికి తమ శక్తులను ఉపయోగించే పనులకు ఇరు కలిగిన పౌరులు వేలాదిమంది నగరంలో వున్నారని తన విశ్వాసమని కూడా చెప్పారు.

గన్నవరం ప్రజలకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5— గన్నవరం కానసభా నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో శ్రీ కాకాని వెంకటరత్నంను ఎన్నుకొని, కాంగ్రెసుకు తమ పూర్తిమద్దతు ఇచ్చినందుకు గన్నవరం నియోజకవర్గం ప్రజలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఫ్రాన్సు సంక్షోభం:

ఇప్పటికి పెక్కు సమ్మెలు కొనసాగుతున్న పరిస్థితి

శాంతి పునరుద్ధరణకు కొత్త చర్యలను తీసికొనే విషయమై మంత్రివర్గ పరిశీలన

పారిస్, జూన్ 6—

ఫ్రాన్సులో కొందరు కార్మికులు తిరిగి పనులలో చేరినప్పటికి, ఉధృతంగా, విస్తృతంగా కొనసాగుతున్న సమ్మెల ఉద్యమాన్ని అణచివేయడానికి కొత్తచర్యలను తీసికొనే విషయమై పరిశీలించ నిమిత్తం నేడు ప్రెసిడెంట్ డిగోల్ తన మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ఫ్రాన్సులో సమ్మెలు విచ్ఛిన్నమై శాంతి నెలకొనగలదన్న ఆశలు అడియాసలైనవి. సమ్మెల సంక్షోభం మరింత తీవ్రమవుతూ అరాజకత్వం ఏర్పడే సూచనలు కానవస్తున్నాయి. నగరంలో రవాణా పూర్తిగా విచ్ఛిన్నమైనాయి.

రైళ్ళు, పోస్టాఫీసులు, ప్రధాన విమానాశ్రయాలు కార్మికులు, డిపార్టుమెంట్ స్టోర్సు పూర్తిగా స్తంభించి వున్నాయి. పారిస్ ఎనరస్ప్రాంతాలలో కూడా రవాణా సర్వీసులు నిలిచిపోయాయి యూనివర్సిటీ వాతావరణం మూసివేయబడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఎలివేయడంలేదు.

ఫ్రెంచి టెలివిజన్ రేడియో సంస్థలు నామ మాత్రంగా ఎలివేస్తున్నాని, ఫ్రెంచి రేడియో, టెలివిజన్ సంస్థ కార్యాలయం ప్రస్తుతం పోలీసుల అధీనంలో వున్నది.

గని కార్మికులు తిరిగి పనులలో చేరుతున్నారు. కొన్ని ఇన్సూరెన్సు కంపెనీలు, బ్యాంకులు కూడా ఎలివేయడం ప్రారంభించాయి. ఆహారధాన్యాల సప్లయిదారు దెబ్బతినలేదు.

11 మంది ప్రదర్శకుల జాడ తెలియనిస్థితి

పారిస్ విద్యార్థి ప్రదర్శనలలో పాల్గొన్న పదకొండుమంది జాడ తెలియడంలేదని నిన్న శుక్రవారం ప్రొఫెసర్లు, డాక్టర్లు, లాయర్లతో జరిగిన సంఘం ప్రకటించింది

డిగోల్ అనుకూల ప్రదర్శనలు

ప్రెసిడెంట్ డిగోల్ విధానాలకు మద్దతిస్తూ నిన్న పదివేల మందితో ప్రదర్శన జరిగింది. ఇందులో యువకులు హెచ్చుగా పాల్గొన్నారు.

"గ్రామీణులు మధ్య పని చేయండి"

మహిళా కాంగ్రెసు కార్యకర్తలకు శ్రీమతి ఇందిర, శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 5— గ్రామీణులలో గ్రామీణుల మధ్య పనిచేయాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, ప్రధాని ఇందిరా గాంధి నేడు మహిళా కాంగ్రెసు కార్యకర్తలను ఉద్బోధించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల మహిళా కన్వీనర్ల సమావేశంలో ప్రసంగిస్తూ, వారు కేవలం రాజకీయ కార్యక్రమాలలోనే కాక, నాలుగు కార్యక్రమాలలో కూడా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

దీనివల్ల కాంగ్రెసు సంస్థకూడా బలపడగలదని శ్రీమతి గాంధి అన్నారు.

పరస్పర సంఘాలలో న్యాయపర చర్యలు

ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించే సూచన

న్యూఢిల్లీ, జూన్ 5— సహకార ఉద్యమంలో స్వార్థపరి వర్గాల పట్టుకుదిసి తగ్గించుకునేందుకు తీసుకోవలసిన చర్యలు గురించి, ఆ సమస్యను సమగ్రంగా పరిష్కరించేందుకు తగిన శాస్త్రీయ సూత్రాలను తయారుచేసే విషయం గురించి మద్రాసులో జూన్ 12 వ తేదిన జరిగే రాష్ట్రాల ముఖ్యమంత్రుల, సహకారశాఖ మంత్రుల సమావేశంలో చర్చిస్తారు.

అనేక ప్రాంతాలలో కొన్ని చిన్నముఠాలు సహకార సంస్థలను తమ్రోలోకి చేస్తున్నాయని, వారిమధ్య పరస్పర సంఘాలనుంచి యిచ్చే అప్పులు చిన్న రైతులకు, కౌలుదారులకు అందడంలేదని, ఆ సంఘాల ద్వారా లభించే లాభాలలో ప్రధానభాగం కొద్దిమంది స్వార్థపరులు కుక్కిన చేసుకుంటున్నారని దేశంలోని వివిధ వర్గాలు తరచుగా విమర్శ చేస్తున్నాయి.

కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఇటీవల త్వరితంగా జరిపిన పరిశీలనలో ఆ అభిప్రాయం సరియైనదేనని తేలియచ్చింది.

ఆ అధ్యయనం ప్రకారం, ఆంధ్రప్రదేశ్, బీహార్, మహారాష్ట్రలలో పెద్ద

జార్జిపై నిరసన సంఘటనలు

ముగుసు పౌరుల మృతి

టోకియో, జూన్ 6— జపాన్ యుద్ధం ప్రకటన వార్షికోత్సవం సందర్భంలో జార్జిపై నిరసనకు పిలుపునిచ్చిన వామపక్షవాదులు ఎర్రజెండాలతో ఊరేగింపు జరిపారు. ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు పౌరులు మరణించారని అధికారులు తెలియజేశారు. గాయపడిన వారిని రైల్వే ఆస్పత్రులో చేర్చినట్లు తెలిసింది.

ఆ సంఘటన జరగడానికి గల కారణాన్ని విచారిస్తున్నట్లు తెలియజేశారు.

బంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

జూన్ 23 వ తేదీన

న్యూఢిల్లీ, జూన్ 6— బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక జూన్ 23 వ తేదీన జరుపుతుంది. అందుకు కొత్త నామినేషన్లను పిలుస్తారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో బీహార్ కాంగ్రెస్ నాయకులు సమావేశం జరిపిన తర్వాత ఈ విషయాన్ని అంగీకరించారు.

గుంటూరు జిల్లాలో రోగి మృతి

అర్జెంటైనాలో

బోనస్ ఐర్స్, జూన్ 6— అర్జెంటైనాలో మొదటిసారి గుండెమార్పిడి జరిగిన రోగి శ్రీ ఆంటోనియో లాన్ప్రక్ నిన్నటి నేడు మృతి చెందారు.

నాలుగు రోజుల క్రితం అయనకు అపరేషన్ చేశారు.

రైల్వే కార్మికులతో ప్రభుత్వ ఒప్పందం

హైదరాబాద్, జూన్ 6— సమ్మె చేస్తున్న రైల్వే కార్మికులకు, రవాణాశాఖ మంత్రి జాన్ దాయంబుకు జరిగిన చర్చలలో కార్మికులకు జీతాలు పెంచడానికి వీలుగా శాశ్వత ఒప్పందం కుదిరింది

ఈ ఒప్పందం ప్రకారం సమ్మెదారులు ఓటింగ్ తీసుకోనవలసివుంటుంది. ఈ ఒప్పందంపై ఈ రాత్రికి సమాధానం చెప్పగలమని ప్రతినిధులు చెప్పారు.

పాకిస్తాన్, గ్రీసులకు అయుధ సహాయం

అమెరికా ప్రభుత్వ "ఉన్మాద చేష్ట"కు నిదర్శనమని న్యూయార్క్ టైమ్స్ విమర

వెలబల్లి గేటువద్ద స్తంభానికి జీపు డీ

తన. జూన్ 5— రాష్ట్ర ప్రణాళికా సంఘసభ్యుడు చిత్తూరు జిల్లా కర్షకసమాఖ్య ప్రెసిడెంటు శ్రీ ఈశ్వరదాస పేణు గోపాలరెడ్డి నిన్న మల్లాం నుంచి తనకు జీపులో ప్రయాణం చేస్తుండగా నాయుడు పేట సమీపాన వెంబల్లి గేటు ఉర్నింగువద్ద జీపు ఇనుప స్తంభాన్ని ఢీకొని శ్రీ పేణు గోపాలరెడ్డికి, మరి ఇద్దరికి కొద్దిపాటి గాయాలు తగిలాయి.

వారు వెంటనే సూళూరుపేట హాస్పటలుకు వెళ్లి చికిత్సపొంది తమ స్వగ్రామం తడ చేరారు.

సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఆఫీసు కాంటాక్ట్ జనరల్ కార్యాలయంలో భవనానికి వాటర్ ప్రూఫింగు నిర్వహణకు 15-6-1968 వ తేదీ సాయంత్రం మూడు గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. మేనాన్ బజార్, హైదరాబాద్, వారు నీలుచేసిన టెండర్ రేట్ కాంట్రాక్టును నిలుపుచున్నారు. అందవద్దు. రు 28.16/- టెండరు ఫారం నిలువ 5/- ఇతర వివరాలు 5.6.1968 తేదీ గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

DAVP 635 (223 /68

విజయ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: లలిత విలాస్, కోవెల మూడవవారి వీధి, సూర్యారావుపేట, పోస్టు బాక్సు నెం. 378 విజయవాడ-2

ప్రకటన

ఈ కంపెనీయొక్క సంవత్సర సాధారణ సమావేశము 28-6-1968 తేదీ శుక్రవారము సాయంత్రము 4 గంటలకు కంపెనీయొక్క రిజిస్టర్డు ఆఫీసులో సాధారణ వ్యవహారములు పరిశీలించుటకు జరుగును. మీటింగు నోటీసులు అందరు సభ్యులకు పంపబడినవి.

కంపెనీవారు బదిలీపత్రాలు 14-6-68 నుండి 28-6-68 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడును.

బోర్డు ఆజ్ఞతో

ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య,

విజయవాడ, 3-6-68 చైర్మన్

'ప్రస్తుత పరిస్థితిలో ఫ్రంట్‌లో వుండకతప్పదు'

బెంగాల్ క్రాంతిదళ్‌ను రద్దుచేయడంపై శ్రీ అజయ్‌ముఖర్జీ స్పష్టీకరణ

బి. కె. డి. నిర్ణయాన్ని విమర్శిస్తూ పలువురి వ్యాఖ్యలు

కలకత్తా, జూన్ 5—

పశ్చిమ బెంగాల్‌లో గల ప్రస్తుత రాజకీయ పరిస్థితి దృష్ట్యాను, రాష్ట్ర ప్రజల శ్రేయస్సుదృష్ట్యాను తాము యునైటెడ్ ఫ్రంట్‌లోనే వుండిపోవలసి వున్నదని శ్రీ అజయ్ ముఖర్జీ నిటిరాత్రి ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన తర్వాత విమానాశ్రయంలో తెలియజేశారు.

భారతీయ క్రాంతిదళ్ జాతీయ కార్యవర్గం సమావేశంలో పాల్గొని శ్రీ ముఖర్జీ నిన్న రాత్రి తిరిగి వచ్చారు.

యునైటెడ్ ఫ్రంటులో వున్నందుకు పశ్చిమ బెంగాల్ భారతీయ క్రాంతిదళ్ కార్యవర్గాన్ని జాతీయ కార్యవర్గం రద్దు చేయడాన్ని గురించి ప్రశ్నించగా, ముఖర్జీ "దీనిని మేము అంగీకరించలేదు" అని తెలియజేశారు.

"మేము తర్వాత గైకొనవలసిన గురించి త్వరలో నిర్ణయిస్తాము" అని కూడా ఆయన అన్నారు.

ఫ్రంట్ కన్వీనర్ వ్యాఖ్య

భారతీయ క్రాంతిదళ్ కేంద్ర నాయకత్వం గైకొన్న పై తీరిక తాము ఎంతమాత్రం ఆశ్చర్యపడలేదని పశ్చిమబెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ శ్రీ జ్యోతిబసు తమతో తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్‌పార్టీ కార్యవర్గాన్ని రద్దు చేయాలని భారతీయ క్రాంతిదళ్ గైకొన్న నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ జ్యోతిబసు కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేయాలన్న పశ్చిమబెంగాల్ ప్రజల అభిలాషకు ఈ నిర్ణయం వ్యతిరేకమైనదని అన్నారు.

శ్రీ జ్యోతిబసు వివరణ

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంటును విచ్ఛిన్నపరచడానికి భారతీయ క్రాంతిదళ్ జాతీయ కార్యవర్గం ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తారని రాష్ట్ర ఉప మంత్రి మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబసు చెప్పారు.

యునైటెడ్ ఫ్రంట్ బలమన్యానికి దక్కకుండా రాష్ట్రప్రభుత్వం ఏమి చేసినా తాము సమర్థించగలమని కూడా ఆయన అన్నారు.

శ్రీ హేమంతకుమార్ వ్యాఖ్య

భారతీయ క్రాంతిదళ్ కేంద్ర కార్యవర్గం నిర్ణయం దురదృష్టకరమైనదని అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుడు రాష్ట్ర మాజీమంత్రి శ్రీ హేమంతకుమార్ బసు అన్నారు.

శ్రీ అజయ్‌కుమార్ నాయకత్వం కింద దళ్ రాష్ట్ర కార్యవర్గం గైకొన్న నిర్ణయం సమయోచితమైనదని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టు నాయకుని వివరణ

బి. కె. డి. కేంద్రనాయకత్వం నిర్ణయం "హాస్యాస్పద మైనది"ని పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పశ్వనాథ ముఖర్జీ అన్నారు.

మత నామాంతరీకరణ నిరోధిక

హైదరాబాద్‌లో జరుపడానికి సంత్ హుమ్‌నింగ్ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5 — హైదరాబాద్‌లో మతప్రచారమను స్వాతంత్ర్యంలోకి తీసుకరాబోతే, అని మతాలవారు పొరుగువారుగా మెలగకపోతే తాను ఆమరణ నిరాహార వ్రతం పూనుగలనని నిజామాబాద్ చెందిన సంత్ హుమ్‌నింగ్ తత్రవర్తి నిన్న ఇక్కడ తెలియజేశారు.

గత నెలరోజులనుంచి ఆయన ఇక్కడ వుంటున్నారు. ఆయన ప్రత్యేక గౌరవ సంఘ సేవానాయకుడు.

కేంద్రాల స్వాతంత్ర్య సమరానంతరం భారతదేశం బ్రిటిషు దాసత్వం నుంచి విముక్తినందినదని, ఏ చిన్న విషయాలకైనా మతస్వరూపాన్నిచ్చి తంటలు పగులకొట్టడం అరంభిస్తే తిరిగి కేంద్రాల నాటి పాలనత్వాన్ని ఆహ్వానించినట్టు అగుతుందని ఆయన అన్నారు.

హిందు, ముస్లిం, సిక్, క్రిస్టియన్ మతస్థులందరివి మత కల్లోలాలు పెట్టాని పేద్దా భారతదేశానికి మన్ను తేవలదని తమరు కోరారు.

రాష్ట్రపతిగారి అన్ని మతాల అధినేతలతోను ఒక సంఘాన్ని ఏర్పరచ వలసిందని, ఏ ప్రాంతంలో నైనా కలోలు చారంభిస్తే పత్రికలందరు స్వయంగా ఆ ప్రదేశాన్ని సందర్శించి కల్లోలానికి కారణమైనవారిని అప్పగించ వలెనని అన్నారు.

హైదరాబాద్‌నుంచి 'స్పెక్టేటర్' ఆంగ్లవారపత్రిక ప్రారంభం

హైదరాబాద్, జూన్ 5— మాజీ విదేశాంగ అవ్ కొంగ్రెస్ పార్టీ ఎం. పి. శ్రీ ఎం. చంద్రశేఖరం "స్పెక్టేటర్" అనే ఆంగ్లవార పత్రికను ప్రారంభించారు. కొలి సంచిక మున్ను విడుదలైంది.

"1964లోని హింసాత్మక మైన సరద దృశ్యాలను ఊహించుకుంటే మిత్రాకమిటి నివేదికలను అమలుచేయడం ఒక్క క్షణ కాలమైనా ఆలస్యం కానీయం. మన స్వయంకృతితోనే ఈ కార్యక్రమాన్ని నెరవేర్చుకోవాలి.

కొత్తలేటి గొడవ

"కొత్తలేటు ఒక సహజమైన సరస్సు. 12 వేల క్యూసెక్కుల నీరు ఎడతుంది. ఇన్నాళ్ళ కాలంలో కొత్తలేటి నుంచి ఏ సమస్యలు రాలేదు. ఈ సరస్సు నీరు ఎక్కువగా ఉన్నప్పుడు ఎగువ ప్రాంతాలు మునిగిపోతాయి. ఇ

విజయవాడ డివిజన్‌లో రైల్వే ఆర్థికస్థితి

మెరుగుపడినట్టు శ్రీ శ్రీనివాసన్ వెల్లడి

భీమవరం స్టేషన్ అభివృద్ధికి అధికారి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) భీమవరం, జూన్ 6 —

విజయవాడ రైల్వే డివిజన్‌లో ఆర్థిక పరిస్థితి మెరుగుపడినట్టు మొన్న సూపరింటెండెంటు శ్రీ ఆర్. శ్రీనివాసన్ ఇక్కడ వెల్లడించారు.

స్థానిక కొణాల, స్టేడి. రైలు, జాగరి సర్వెంట్సు అసోసియేషనువారు ఏర్పాటు చేసిన విందు సందర్భంగా పౌరసంఘాల రైల్వే విజయవాడ డివిజనల్ మానేజరు మాట్లాడుతూ భీమవరం కేంద్ర స్థానమని, భీమవరం వర్తకులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు తమకు పూర్తిగా తెలుసునని, గత రెండు సంవత్సరాలనుంచి రైల్వేకు కలిగిన నష్టంవలన తాము అనేక ఇబ్బందులను భరించవలసి వచ్చినదని, ఇకముందు ఇక్కడి అవసరాలకు సాధ్యమైన పనులను చిత్తశుద్ధితో జరుగుతాయని అన్నారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కొండపల్లి సూర్యయ్య, కార్యదర్శి శ్రీ సుబ్బరాయుడు మొదలయ్యా స్వాగతం చెప్పారు. శ్రీ చెరుకూరి వెంకటేశ్వరరావు తమ సంఘం వారు తమకు సమర్పించిన సమస్యల గురించి, ఇక్కడ పడుతున్న ఇబ్బందులను గురించి సవివరమైన ఉపన్యాసం సమర్పించారు.

భీమవరం గ్రామస్థులకు బస్టు భీమవరం మధ్యగా హనుమాన్ జంక్షన్ వరకు ఏర్పాటు చేయడం గురించి, ఇక్కడ గత ఏడాదికి అది ఎలా పనిచేసిందో అర్థమవుతుందని అన్నారు. ఎక్కువ ఆదాయం వచ్చే విధానాలు తమ దృష్టిలో ఉన్నాయని, ప్యాసింజర్ రిడ్డీ బస్టు అనేదానికి రైల్వే ఎన్నడూ బయటపడలేదని, ఇక్కడ కార్మికులు కొత్తగా రైల్వే పనులు చేయడానికి ఇష్టపడుతున్నారని, ఇక్కడ కొత్తగా రైల్వే పనులు ప్రారంభించడానికి ఇక్కడి కార్మికులు ఇష్టపడుతున్నారని, ఇక్కడ ఇప్పటికే ఎన్నో పనులు జరిగాయ

ఫోన్‌తగాదాపై హత్య

హైదరాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5— ఎలెక్ట్రిక్ పోలు వాగుచేసినందుకు గాను ఈయవలసిన ఇరవై రూపాయల సొమ్ముపై ఏర్పడిన తగాదా హత్యకు దారితీసిన ఉదంతం ఒకటి ఇక్కడ తెలియవచ్చింది.

తిలక్‌రాజ్ (32) అనే వ్యక్తి మరో యువకునితో కలిసి మెహర్ సింగ్ అనే వింది కాంక్రీటుతో ఇంటికి పోయాడు. తిలక్‌రాజ్ సంబంధం కాంట్రాక్టుదారుడు. అతను ఒక ఎలక్ట్రిక్ పోలు వాగుచేయడానికిగాను మెహర్‌సింగ్‌కు ఇచ్చాడు. అయితే పంకాను మెహర్‌సింగ్ వాగు చేయలేదట దానికి ఇరవై రూపాయలను తనను తీసుకునేందుకు మెహర్ ఇంటికి వెళ్లాడట.

పంకాను మెహర్‌సింగ్ తిరిగి ఇచ్చివేయడానికిరాకరించినట్లు, తత్ఫలితంగా ఇద్దరు వ్యక్తులతో మాటాడుకున్నారని. అంతలోనే మెహర్‌సింగ్ ఇంటోకిపోయి కత్తితీసుకువచ్చి తిలక్‌రాజ్ రొమ్ములో దిగపొడవడం తెలుస్తున్నది.

తిలక్‌రాజ్‌కు గాయమైనట్టు ఉస్మానియా హాస్పిటల్‌కు కొనిపోయినట్టు తెలుస్తున్నది.

హత్యచేసినట్టు చెప్పబడుతున్న మెహర్ అగుపించడం లేదట.

80 లక్షలతో కోనసీమలో హార్లిక్సు ఉత్పత్తి కేంద్రం

నిపుణుల బృందంచే స్థల పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అమలాపురం, జూన్ 5—

సుమారు 80 లక్షల రూపాయల పెట్టుబడితో కోనసీమలో హార్లిక్సు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించదలచి, నిపుణుల బృందంవారు స్థలపరిశీలన కావించారు.

హార్లిక్సు కంపెనీ సాంకేతిక నిపుణుల బృందం వారు అమలాపురం పంచాయతీ సమితికి చెందిన కొమరగిరి పట్టం, కోడూరపాడు, అల్లవరం గ్రామాలను సందర్శించి ఎరువు సాంద్రతను పరిశీలించి, ఉత్పత్తికి కావలసిన పాలు, మొక్కజొన్న, తరితర ముడిపదార్థాలు ఇక్కడ లభించగల అవకాశాల గురించిన వివరాలను సేకరించారు.

నిపుణుల బృందంలో ఎరువు పోషణశాఖ డిప్యూటీ డైరక్టరు శ్రీ పి.ఎస్. ఆర్. ఆంజనేయులు, జిల్లా ఎరువు పోషణాధికారి శ్రీ ఎస్. మధుసూదనరావు, పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎ. వెంకటరావు, డైరీ ఇంజనీరు వున్నారు.

ప్రాథమిక పరిశీలన పిదప ఈ బృందం కోనసీమలో హార్లిక్సు ఉత్పత్తికి కావలసిన ముడి సరకులు లభ్యం కాగలవని, ఫ్యాక్టరీని పెట్టడానికి ఈ ప్రాంతం తగినదని అభిప్రాయపడినట్లు అమలాపురం ఎరువు పోషణ విస్తరణాధికారి శ్రీ ఎం.ఎస్. మార్తాండరావు సమితి సభ్యులతో సమావేశంలో వెల్లడించారు.

అమలాపురం సమితికి రావలసిన అప్పుల వసూళ్లు

అమలాపురం, జూన్ 5— ఈ పంచాయతీ సమితికి రావలసిన అప్పులు 30,800 రూపాయలను 1967-68 లో ప్రజల నుంచి పూర్తిగా వసూలుచేసిన లోన్సు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. వి. కోదండరామాన్ని, ఇందుకు సహకరించిన విస్తరణాధికారులను, గ్రామసాయి కార్యకర్తలను, వి. డి. ఓ. ఇన్‌చార్జి శ్రీ మహమ్మద్ నూరి సమితి సభ్యులు సమావేశంలో అభినందించారు. ప్రభుత్వానికి సమితి నుంచి కావలసిన సొమ్ము పూర్తిగా చెల్లించినట్టు శ్రీ మహమ్మద్ నూరి తెలిపారు.

ఆంధ్రరత్న జయంతి

అమలాపురం, జూన్ 5— ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 70 వ జయంతి ఇటీవల ఇక్కడి కోనసీమ సహకార బ్యాంకులో జరిగినది. సభకు శ్రీ చిత్రపు నరసింహరావు అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ గుమ్మడిదల వేంకటనుర్యారావు, ఎన్. ఎస్. మూర్తి ప్రభృతులు గోపాలకృష్ణయ్య, జీవితం పంచుకొని, కొన్నిత్యం, సత్యసంధత, త్యాగాల గురించి ఉపన్యసించారు.

శ్రీ రేకపల్లి శ్రీనివాసరావు వందన సమర్పణంతో సభ విజయవంతంగా ముగిసినది.

అమలాపురం, జూన్ 5. శ్రీప్రజ్ఞానంద సరస్వతి స్వామి ఇక్కడ తమ ఉపన్యాస కార్యక్రమాలను ముగించుకొని రెండవ తేదీ బయలుదేరి ముద్రాసు వెళ్ళారు. ఒకటవ తేదీన జరిగిన ముగింపు సమావేశంలో ఎరువుపురజనులు స్వామి ఆధ్యాత్మిక కొన్నత్యాన్ని ప్రశంసించారు.

అఖిలభారత పశువైద్య నిపుణుల సమావేశం

హైదరాబాద్, జూన్ 5— మొన్న ఇక్కడ ప్రారంభమైన పద్దెనిమిదవ అఖిలభారత పశువైద్య నిపుణుల సమావేశం చర్చలు జరుపడానికిగాను కాబోలు ఏర్పడింది.

ఉదయం జరిగిన తొలిసమావేశంలో "సంకరజాతి పశువుల వ్యాధులు అన్న అంశంపై చర్చ జరిగింది. ఈ చర్చా సమావేశానికి ముద్రాసుకు చెందిన డైరెక్టర్ అఫ్ యానిమల్ హస్బెండరీ డాక్టర్ ఐ. డి. మంత్రి మూర్తి అధ్యక్షత వహించగా కేరళ యానిమల్ హస్బెండరీ డైరెక్టర్ డాక్టరు నారాయణ మీనన్ ఉపన్యాసం ప్రారంభించారు. హైదరాబాదు పశువైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టరు అర్. యస్. రాఘవన్ సంధానకర్తగా వ్యవహరించారు.

రెండవ సమావేశంలో జీవతతి కొరకు ఆర్థిక వియోగాలు" అన్న అంశంపై చర్చ ప్రారంభించబడింది. మహారాష్ట్ర యూనియన్ హస్బెండరీ డైరెక్టర్ డాక్టర్ రామామాన్ అధ్యక్షత వహించారు.

ఈ అంశంపై ఒక పత్రాన్ని సమర్పిస్తూ భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ సైంటిస్టు డాక్టర్ ఎన్. డి. ఘోష్, ప్రయోగాత్మక పరిశీలనలు విజయవంతమైనట్టు ఎరువు గ్రామం బుదు లిగ్గించుటకు గాను కొత్త అరహా ఎద్దుగ్రామం తయారుచేసే జాతీయ పంథను నెలకొల్పి, దాని కొరకు ప్రతి రాష్ట్రంలోను ఎన్నదగిన ప్రాంతం తీరు సూచించారు.

సారా త్రాగగా ఇద్దరి మృతి

కోమలపూడిలో

నెల్లూరు, జూన్ 5— ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో వున్న కోమలపూడి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు మే 25 తేదీన దొంగ సారా త్రాగగా అక్కడికక్కడే మరణించారు. సారా త్రాగిన ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి హాస్పిటలులో క్రమంగా కోలుకొంటున్నాడు.

ఆ సారాలో విషపదార్థం వున్నట్టు తెలుస్తున్నది.

పద్దిపాడు సమితిలో దుర్భిక్ష నివారణ కృషి

రు. 105 వేల వ్యయంతో రోడ్ల నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, జూన్ 5— మద్దిపాడు పంచాయతీసమితికి చెందిన దుర్భిక్షప్రాంతాలలోని కూలివనివారికి పనికల్పించడానికి ప్రభుత్వం వారు నిధులను మంజూరుచేశారు.

పల్లామల్లి, నేకునంబాదా, చంద్రపాడు గ్రామాలను ఒంగోలు-కర్నూలురోడ్డుకు కలపడానికి రోడ్డువేయడం, 45 ఎల్ ఎస్ మేటుతోను, పెల్లంపల్లి దొడ్డవరం, మనుపకొండ రోడ్లకు రు. 60 వేలను ఎస్టిమేటుతోను మంజూరుచేశారు.

పనులు చాలాచురుకుగా జరుగుతున్నాయి. ఈ పనులవల్ల సుమారు అరు వందలమంది కూలీలకు ప్రతి రోజు కూలిపని లభిస్తున్నది.

మద్దిపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మోవర్తి పున్నయ్యచౌదరి సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వెవిగళ్ళ వెంకటరామయ్యచౌదరి పనులు చురుకుగా కొనసాగడానికి సర్వవిధాల కృషి చేస్తున్నారు.

రెండు రోడ్డు పనులను బ్లాక్ లెవల్‌లో సమితి సూపర్‌వైజర్లు శ్రీ పి. కోటిలింగాచార్యులు, శ్రీ టి. వెంకటన్నయ్య పర్యవేక్షిస్తున్నారు.

విపణివీధి

వాలియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 5—

వెండి 1 కిలోగ్రాము	530.00
10 గ్రాములు	5.35

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	380.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుమన్	34.50
వెంబర్లు	41.25

బియ్యం (కొత్తవి)

అక్కుమన్	72.60
వెంబర్లు	86.42

అపరాలు

కందులు	101.00
మినుములు	112.00
పెసలు	103.00
శనగలు	87.00
వేరుశనగ మానె	243.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, జూన్ 5— శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్ : నెం. (48989)

[ధరలు 100 కె. జి. లకు]

తెల్లజొన్నలు	78.00	82.00
చప్ప జొన్నలు	55.00	56.00
ఎర్ర జొన్నలు	66.00	67.00
పసుపు	280.00	288.00
కందులు	100.00	1050.00
ఎర్ర కందులు	90.00	950.00
పెసలు	110.00	1150.00
మినుములు	130.00	135.00
శనగలు	88.00	89.00
పల్లీలు	—	—
ఉలవలు	59.00	60.00
బెల్లం	170.00	185.00
బెండలు	63.00	64.00
మొక్క జొన్నలు	66.00	67.00
మిరపకాయలు	130.00	135.00
చింతపండు	100.00	115.00
మల్లిగడ్డలు	19.00	23.50
గోధుమలు	135.00	145.00
ఉక్క గోధుమలు	100.00	105.00
కుసుమలు	67.00	68.00
మామిడి	175.00	190.00
ఇలాతి పలుకులు చిన్నవి	—	—
ఇలాతి పలుకులు పెద్దవి	153.00	154.00
అముదాలు	88.00	89.00
వత్తిగింజలు	52.00	53.00
పెద్ద కందివన్నె	155.00	160.00
చిన్న కందివన్నె	140.00	150.00
మినవవన్నె	175.00	176.00
పెసరవన్నె	152.00	154.00
శనగవన్నె	102.00	103.00
పిరికినగవన్నె	162.00	163.00
ధవియాలు	100.00	115.00
ఇలాతికాయ	90.00	95.00

మంచిమానె 105 జి.లకు —

ఒంగోలు, జూన్ 5— మైనంపాడులో లోగడ రెవిన్యూ శిస్తు బాకీకై జప్తు చేసిన అస్తులను విన్న వేలం వేయవలసి వుండగా పాటదారులు ఎవరు రాకుండా వేలాన్ని బహిష్కరించడంతో వేలం పాటను మరొక రోజుకు వాయిదా వేశారు.

లారీకిందపడి బాలుని మరణం

రాచూరువద్ద దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జాన్‌పేట్ల గూడెం, జూన్ 5— తిరుపతి - అమలాపురం ఎక్స్‌ప్రెస్ బస్సు లారీ మొన్న ఇక్కడి గుడ్డుపన్ను చలితంగా రెండు బస్సులు దెబ్బతిన్నాయి. లారీ డ్రయివరు గాయపడినాడు. బస్సు ప్రయాణీకులు వేరే బస్సులలో బయలుదేరారు. పట్టణ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు.

ఆదివారంనాడు కంకర తీసికువెడుతున్న లారీ కిందపడి ఒకరు సమీపాన పరిగి చిన్నయ్య (10) అను బాలుడు మరణించాడు.

అనాథ విజయవాడకు చెందిన ఆయిల్ టాంకరు డ్రయివరుల బంధువు. దాదాపుడి అవల గ్రుద్దుకొనగా లారీ దెబ్బతిన్నది. బస్సు వాడయాయి. ఒక ఎద్దు చనిపోగా, రెండవ గాయపడినాయి.

లివర్ వ్యాధియా?
ఇందుకు తగిన చికిత్స
జమ్మివారి
లివర్‌క్యూర్

పిత్తల యొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రత్యేక ఔషధము

జమ్మిశ్రీవెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4
బ్రాంచీలు: బెంగుళూరు-2; కుంబకోణం; తిరుపతిపల్లి-2; హైదరాబాద్-20

జమ్మివారి "మిల్క్ ఆఫ్ మెగ్నీషియా"
ఆమ్లహారిణి, మిత విరేచనకారి
"హూకో" కోరింత దగ్గు నివారిణి
"న్యూట్రిటోన్" ఆకలి పుట్టించు, జీర్ణశక్తినిచ్చు టానిక్ లనువాడండి.

7-6-68 నుండి
ఈ దిగువ కేంద్రములలో — మ్యాటినీతో
గుంటూరు — లిబర్టీ థియేటర్, నీలాయపాలెం — రాజేశ్వరి కళామందిర్
భీమవరం — వెలకం టాకీస్.
ద్వేషము, పగ కడ పురికొల్పినందున నన్ను నేనే మరచిపోయి, పగ పాడింపబోయి తన్నుహత్యచేసి దండుకున్న అభాగ్యుడు — వాడు పిల్లవాడు గాడను

గౌతమి పిక్చర్స్ వారి
నిరోషి
చిత్రంలో
దర్శకత్వం: విదాదాబిరాసి యస్.రామబ్రహ్మం
తప్పక చూడండి!
అతి త్వరలో: విజయవాడ — శ్రీ సరస్వతి పిక్చర్ వ్యాలెస్
నెల్లూరు — విజయలక్ష్మి టాకీస్, మరియు రాజమండ్రి, కాకినాడ, తెనాలి
— గౌతమి రిలీజ్

ఆంధ్రా-సీడెడ్: విజయా కంబైన్స్ | నైజాం: విజయా డిస్ట్రిబ్యూటర్స్ | మైసూరు: విజయానంద్

జూన్ 21 విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం
శ్రీమాతా పిక్చర్స్
చిన్నారి పాపలు
స్క్రీన్‌ప్లే-డైరెక్షన్: సావిత్రి కథ-నిర్వహణ: వి.సరోజని
మాటలు: రమణ, సరోజని. సంగీతం: పి.లీల, (సూపర్విజన్) కోదండపాణి. ఫొటోగ్రఫీ: శేఖర్-సింగ్.
ఎడిటింగ్: మూర్తి. M.S.N. ఆర్టు: మోహన. నృత్యం: రాజసులోచన.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao.